క్లుప్తంగా

'జేఈఈ అడ్వాన్స్'లో విద్యార్థుల ప్రతిభ


సత్తిరాం


కార్తీక్

ఖానాపురం : జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ గట్లు సురేందర్ తెలిపారు. స్కూల్ ఆవరణలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కూల్ విద్యార్థులు సత్తిరాం 1221, కార్తీక్ 1802 ర్యాంకు సాధించి ఐఐటీలో నేరుగా సీట్లు పొందినట్లు తెలిపారు. అలాగే కళాశాలకు చెందిన బాలకృష్ణ 7, మహేశ్ 679, విష్ణు 930, రాజ్‌కుమార్ 2012 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించి ఐదేళ్ల కోర్సుల్లో ప్రవేశ అర్హత సాధించినట్లు చెప్పారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

కొనసాగుతున్న దీక్ష



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలీలో తండ్రి మిట్టపెల్లి శ్రీనివాస్‌కు దక్కాల్సిన ఆస్తి కోసం అతడి కుమారుడు అరవింద్ చేపట్టిన దీక్ష సోమవారం 8వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా దీక్షకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నమిండ్ల శ్రీనివాస్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఆస్తి ఇవ్వాలంటూ స్థానిక పెద్దలు తీర్మానం చేసినా, సమస్య పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. తండ్రి లేని అరవింద్‌ను మోసం చేయడానికి అతడి బాబాయిలు కరుణాకర్, బాబాయి యత్నిస్తుండడం దారుణమన్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చొరవ తీసుకుంటానని చెప్పారు. దీక్షకు మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య సైతం మద్దతు తెలిపారు.

నివాళి



నర్సంపేట : అహల్య బాయి హోల్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. దేశ సంస్కృతి, చరిత్ర, సనాతన ధర్మాన్ని పరిరక్షించే దిశగా అహల్య బాయి హోల్కర్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్‌సింగ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెందిన కూనమల్ల సుదర్శన్ ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోగా పేదరికంతో ఇబ్బంది పడుతున్న అతడికి అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు సోమవారం రూ.25 వేల సాయం అందజేశారు. తొలుత సుదర్శన్‌ను అతడి మిత్రులు పరామర్శించారు. ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సుదర్శన్ స్నేహితులు కొడగాని రవీందర్, జక్కు మురళి, సారంపల్లి రాజిరెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, తాటి సదానందం, ఆంథోనిరెడ్డి, కక్కెర్ల వెంకన్న, బొత్త శ్రీనివాస్, ప్రభాకర్, ఆకుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నర్సంపేట : చెన్నారావుపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు పిట్టల కుమార్‌ను అతడి తల్లి విజయ ఇటీవల మృతి చెందిన క్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, తదితరులు సోమవారం పరామర్శించారు. తొలుత విజయ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, నాయకులు సింగారం రామకృష్ణ, నీరటి రాజు, తాళ్ల రవీందర్, భూసాని స్వామి, కీసరి సాంబరాజు, బొమ్మరబోయిన పరమేశ్వర్, ఓరుగంటి తిరుపతి, జెట్టబోయిన రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : జెండా ఎగరేస్తున్న టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, నాయకులు



గీసుకొండ: జెండా వందనం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్



ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

జిల్లావ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, తదితర రాజకీయ పార్టీల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో, కళాశాలల్లో, పట్టణాలు, పల్లెల్లోని ప్రధాన కూడళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ సాధనలో పోరాడి ప్రాణాలర్పించిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


నర్సంపేట : మెప్మా, మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


దుగ్గొండి : జెండా ఎగరేస్తున్న సీఐ సాయిరమణ


పర్వతగిరి: జెండా వందనం చేస్తున్న ఉద్యోగులు


వర్ధన్నపేట: జెండా వందనం చేస్తున్న నాయకులు


రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


సంగెం : ఎంపీడీఓ కార్యాలయంలో..

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం


దుగ్గొండి : క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాసరెడ్డి


ఖానాపురం : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

దుగ్గొండి : కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి మండల కేంద్రంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. సోనియా గాంధీ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని దివాళా తీయించి అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, నాయకులు చుక్క రమేశ్, ఇంగోళి రాజేశ్వర్‌రావు, బూర్గు రవీందర్, రామారావు, దంజ్యా నాయక్, ఆవుల నర్సింహారెడ్డి, కొలిపాక బుచ్చయ్య, డ్యాగం శివాజి , రవివర్మ, పెండ్లి వెంకటేశ్వర్లు, కోతి మమత, సుజాత, శాంత, పాదిల నరేశ్, కొలుగూరి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకట ప్రసాదరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, నాయకులు ముస్తఫా, భిక్షంరెడ్డి, ఉపేందర్, వేణుగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తుల ఉన్నతే ధ్యేయం

● మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్


కీర్తన చేరాలును సన్మానిస్తున్న దేవేందర్, నాయకులు

నర్సంపేట : ముదిరాజ్ కులస్తుల ఉన్నతే ధ్యేయంగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) కార్యక్రమాలు నిర్వహిస్తోందని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ తెలిపారు. మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలుగా ఎన్నికైన ధోని కీర్తన చేరాలును ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకుడు కీసరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పట్టణంలోని సర్వాపురంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడారు. కీర్తన చేరాలు రాజకీయాల్లో మరింతగా రాణించి ఉన్నత పదవులు అధిరోహించి కుల కీర్తిప్రతిష్టలు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ముదిరాజ్ కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సామాజిక, తదితర అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కులస్తులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా అసోసియేషన్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముదిరాజ్ సంఘం, అసోసియేషన్ సమన్వయంతో కులంలో పేదల ఉన్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, నాయకులు రాజేందర్, కీసరి వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి నర్సయ్య, ఎర్రబెల్లి మల్లయ్య, ఎర్రబెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి

● సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదర్శనచారి


సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శనచారి

నర్సంపేట : పట్టణంలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని తెలంగాణ విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురిమిల్ల సుదర్శనచారి తెలిపారు. పట్టణంలో ఆ సంఘం కమ్యూనిటీ హాలు వద్ద సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 21 లేదా 22 తేదీల్లో స్థానిక మల్లంపల్లి రోడ్డులోని డివైడర్‌పై ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విగ్రహ ఏర్పాటు సందర్భంగా నిర్వహించనున్న ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్, నాయకులు చంద్రమౌళి, రాము, సత్యం, రవి, లింగాచారి తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫాం ఏర్పాటుపై ఫిర్యాదు


డీటీకి వినతిపత్రం ఇస్తున్న రైతులు

దుగ్గొండి : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని తొగర్రాయి శివారులో కోళ్లఫాం ఏర్పాటు చేస్తున్నారంటూ తొగర్రాయి గ్రామస్తులు, రైతులు డిప్యూటీ తహసీల్దార్ ఉమారాణికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు సమస్యను వివరించారు. గ్రామ శివారులో ఇప్పటికే ఓ కోళ్లఫాం ఉండగా కొత్తగా మరొకటి ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. కోళ్లఫాం కారణంగా పంట పొలాల్లో పనులకు అనారోగ్య బాధల భయంతో కూలీలు రావడం లేదన్నారు. కోళ్లఫాం నుంచి వస్తున్న వాసనతో రోగాల బారిన పడుతున్నామని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి అనుమతి రద్దు చేసి కోళ్లఫాం పనులు నిలిపేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు బండారి ఉప్పలయ్య, యుగంధర్, నర్సయ్య, సాంబయ్య, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'భూభారతి' సదస్సులు

నెక్కొండ : భూసంబంధిత సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూభారతి సదస్సులు మండలంలో ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన టీముకు తను, మరో టీముకు డిప్యూటీ తహసీల్దార్ రవి బాధ్యులుగా వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు. కొత్త పాసు పుస్తకం కోసం, వివరాల నమోదులో సవరణలు, సర్వే నంబర్ల నమోదు, తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు. నేడు (మంగళవారం) పనికర, బొల్లికొండ, 4న గుండ్రపల్లి, పత్తిపాక, 5న సూరిపల్లి, చిన్నకొర్పోలు, 6న ముదిగొండ, తోపనపల్లి, 9న చంద్రుగొండ, 10న అలంకానిపేట, 11న వెంకటాపురం, అప్పల్‌రావుపేట, 12న దీక్షకుంట, 13న నాగారం, 16న రెడ్లవాడ, 17న గొట్లకొండ, 18న పెద్దకొర్పోలు, 19న నెక్కొండ గ్రామాల్లో సదస్సు ఉంటాయని తెలిపారు.

ఖానాపురం : మండలవ్యాప్తంగా నేటి (మంగళవారం) నుంచి భూభారతి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) రాజా రేణుక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (3న) రంగాపురం, మాటువీరారం, 4న రాగంపేట, కొత్తూరు, 5న ఐనపల్లి, 6న దబ్బీర్‌పేట, మంగళవారిపేట, 9న అశోక్‌నగర్, జాలుబంధం, 10, 11 తేదీల్లో తుంగబంధం, ఖానాపురం, 12న పోచారం, బుధరావుపేట, 13న ధర్మరావుపేట గ్రామాల్లో సభలు ఉంటాయని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల సభలు నిర్వహించి భూసమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వివరించారు.

బస్సును ఢీకొట్టిన కారు

ఐనవోలు : ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనక నుంచి కారు ఢీకొట్టిన ఘటన మండలంలోని వరంగల్–ఖమ్మం రహదారిపై చోటు చేసుకుంది. వివరాలిలా.. సోమవారం సాయంత్రం వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు పంథిని బస్ స్టాప్ వద్ద నిలిచి ఉండగా వెనక నుంచి వస్తున్న కారు అదుపు తప్పి ఢీకొంది. కారు ముందు భాగం ధ్వంసం కాగా ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

'ఒకే కేటగిరీలో చేర్చాలి'

ఐనవోలు : దేశవ్యాప్తంగా రజకులందరిని ఒకే కేటగిరీలోకి మార్చాలని ఆలిండియా రజక సంఘం ఉపాధ్యక్షుడు ఉల్లెంగల యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒకే కులం, ఒకే వృత్తిఒకే దేశం, ఒకే ఓటు అంటున్నప్పుడు అందరూ ఒకటే కేటగిరిలో ఉండాలని కోరారు. 18 రాష్ట్రాల్లో రజకులు షెడ్యూల్ కులాలుగా ఉండగా 12 రాష్ట్రాల్లో ఓబీసీలుగా ఉన్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

వర్ధన్నపేట : విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని భవానీకుంట తండాలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. తండాకు చెందిన రైతు మాలోతు వినోద్ సాకుతున్న ఎద్దు రోజువారీగా పొలాల్లో మేతకు వెళ్లిన సమయంలో విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.60 వేల విలువైన ఎద్దు మృతి చెందడంతో బాధిత రైతు వినోద్ కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం తనకు పరిహారం ఇప్పించి ఆదుకోవాలని వినోద్ కోరాడు.

నేడు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

రాయపర్తి : మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ కిషన్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై లబ్ధిదారులకు పత్రాలు అందిస్తారని పేర్కొన్నారు. అర్హులందరికీ దశలవారీగా ఇళ్లు మంజూరవుతాయని వివరించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


నెక్కొండ : మంజూరు పత్రాలు చూపుతున్న లబ్ధిదారులతో రంజిత్‌రెడ్డి, హరీశ్‌రెడ్డి, నాయకులు

● టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి

నెక్కొండ : అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మండలానికి చెందిన లబ్ధిదారులకు సోమవారం వారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు అందుతాయని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్ణీత గజాల్లో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు సాధిస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని అప్పల్‌రావుపేటలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు ఆవుల శ్రీనివాస్, లక్ష్మణ్, సింగం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.


ఖానాపురం : మంజూరు పత్రాలు అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం..

ఖానాపురం : ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు తెలిపారు. మండల పరిధిలోని 147 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పేదలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట ప్రసాదరావు, భిక్షంరెడ్డి, ఎలగందల రాజు, సాగర్‌రావు, వల్లె శ్రీనివాస్, ఎల్లాగౌడ్, ముఖేశ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం, ఆదాయం

● సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కన్నబాబు


మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ కన్నబాబు

వర్ధన్నపేట : చిరుధాన్యాల సాగుతో ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు ఆదాయం పెంచుకోవచ్చని భారత చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కన్నబాబు తెలిపారు. మండలంలోని వెంకట్రావుపెల్లి, ల్యాబర్తి గ్రామాల్లో మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) అధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, సాగు విధానం, విత్తన మోతాదు, రకాలు, దిగుబడి, తదితర అంశాలపై రైతులకు వివరించారు. చిరుధాన్యాలు సాగుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాలపై అవగాహన కల్పించారు. మెట్ట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ వానాకాలంలో సాగు చేసేందుకు అనువైన ఆరుతడి పంటల గురించి వివరించారు. అనంతరం మట్టి నమూనా పరీక్షా విధానం, పాడి పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యవంతం చేసేలా ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ కార్తీక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, తదితరులు పాల్గొన్నారు.

అక్షర సామర్థ్యాలను పెంపొందించాలి

● కోఆర్డినేటర్ కొమురయ్య, హెచ్‌ఎం విజయ


సదస్సులో మాట్లాడుతున్న హెచ్‌ఎం విజయ

వర్ధన్నపేట : 'టాస్–ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో టెన్త్, ఇంటర్ పూర్తి చేయకుండా మానేసిన వారిని ఓపెన్ స్కూల్‌లో చదువుకునేలా ప్రోత్సహించి అక్షర సామర్థ్యాలను పెంపొందించాలని సెర్ప్–డీఆర్‌డీఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, ఇల్లంద స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ కోరారు. మండలంలోని ఇల్లంద ప్రభుత్వ స్కూల్ ఆవరణలో నల్లబెల్లి, ఉప్పరపల్లి, చెన్నారం, కట్ర్యాల, ఇల్లంద, కుమ్మరిగూడెం, కడారిగూడెం, రాందన్‌తండా, చంద్రుతండా గ్రామాల హెచ్‌ంలు, వీఓఏలకు నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడారు. వివిధ కారణాలతో పదో తరగతి, ఇంటర్ చదవకుండా మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్లో చదువుకునేలా ప్రోత్సహించాలని చెప్పారు. నిర్దేశిత గడువులోగా 'టాస్–ఉల్లాస్' కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత హెచ్‌ఎంలు, వీఓఏలపై ఉందన్నారు. సదస్సులో హెచ్‌ఎంలు, వీఓఏలు అప్సర, స్వప్న, కట్ట రజిత, కత్తి స్రవంతి, పద్మ, ఆకుల స్రవంతి, హైమ, మమత, రమ, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనతోనే సమాజాభివృద్ధి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంస్థ బాధ్యులు

● సంస్థ వ్యవస్థాపకుడు కుమారస్వామి

ఖానాపురం : అవినీతి నిర్మూలనతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అవినీతి నిర్మూలన సంస్థ వ్యవస్థాపకుడు పుల్లూరి కుమారస్వామి తెలిపారు. అవినీతి నిర్మూలించాలంటూ సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను మండల కేంద్రంలో ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో అవినీతి, దళారీ వ్యవస్థ వేళ్లూనుకుందని చెప్పారు. ప్రజలు, రైతులు అవినీతితో సతమతమవుతున్నారని తెలిపారు. కొందరు అధికారుల అవినీతి వల్ల పేదలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఓటుతో అవినీతిపరులను ఓడించి విద్యావంతులను ఎన్నుకుంటే ప్రజాసమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అవినీతి నిర్మూలనలో యువత భాగస్వామ్యం కీలకమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాం నర్సయ్య, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్రకాశ్‌రావు, బంధారపు శ్రీనివాస్, వల్లెపు శ్రీనివాస్, సుధాకర్, నాగార్జున్‌రెడ్డి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పశువుల పట్టివేత

ఖానాపురం : ప్రభుత్వ అనుమతి లేకుండా తరలిస్తున్న పశువులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ముతండాకు చెందిన జాటోతు హేమ్లా కొత్తగూడ మండలంలోని కొత్తపల్లిలో తొమ్మిది ఆవులు, ఒక ఎద్దు కొనుగోలు చేసి వరంగల్‌కు తరలిస్తుండగా మండల పరిధిలోని బుధరావుపేట మోడల్ స్కూల్ సమీపంలో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.